## మానవ వికాస వేదిక

# తెలంగాణా రాష్ట్ర 3 వ మహాసభలు

## స్వాగతోపన్యాసం

మిత్రులారా!

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత , మానవ వికాస వేదిక తెలంగాణా రాష్ట్ర శాఖ జరుపుతున్న 3 వ రాష్ట్ర మహాసభలివి.ఈ సభలను జయప్రదం చేయటానికి విచ్చేసిన ముఖ్య అతిధి కి, సభా ప్రారంభోపన్యాసకులకు, ఇతర ప్రముఖ వక్తలకు , మా.వి.వే నాయకులకు,కార్యకర్తలకు, మిత్రసంఘాలకార్యకర్తలకు, నాయకులకు, ఈ సభను అలంకరించిన ప్రతి ఒక్కరికీ మహాసభల ఆహ్వానసంఘం తరఫున స్వాగతం, సుస్వాగతం. 15 సంవత్సరాల ఉద్యమ చరిత్ర గలిగిన మానవ వికాస వేదిక , ఈ మహాసభలకు, కరీంనగర్ జిల్లాలోని మా హుజురాబాద్ పట్టణాన్ని వేదిక గా చేసుకున్నందుకు చాలా సంతోషిస్తూ మా.వి.వే.అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం.

మానవ వికాస వేదిక ఒక మానవవాద సంస్థ. ప్రపంచవ్యాప్తం గా, ఇపుడు శరవేగం తో వ్యాపిస్తున్న భావ జాలం మానవవాదమే. మతానికి ఒక ప్రత్యామ్నాయ జీవన విధానాన్ని చూపుతూ ప్రజా స్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవ హక్కుల స్పృహను ప్రజల్లో పెంచటానికి మానవవాద సంస్థలు కృషి చేస్తు న్నాయి. మానవ వికాస వేదిక కూడా తెలుగు రాష్ట్రాల్లో అదే కృషిని కొనసాగిస్తున్నది. అంతర్జాతీయంగా 60 దేశాల్లో ని,160 కి పైగా వున్న హేతువాద, నాస్తిక , మానవవాద, నైతికవాద, స్వేచ్ఛాలోచనుల, మానవ హక్కుల సంస్థలకు గొడుగు సంస్థగా ఉన్న "హ్యూమనిస్ట్స్ ఇంటర్నేషనల్ "లో సభ్యత్వం గలిగి, జాతీయంగా 80 సంఘాల కు ప్రాతినిధ్యం వహిస్తున్న " భారత హేతువాద సంఘాల సమాఖ్య"(FIRA)లో కీలక పాత్ర వహిస్తున్న మానవ వికాస వేదిక తెలంగాణలో మానవవాద ప్రచారంలో గణనీయ స్థానంలో వుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో, 2004, సెప్టెంబర్ 12 న, హైదరాబాద్ లో ఆవిర్భవించిన ఈ సంస్థ,తెలంగాణలో అనేక ప్రజా చైతన్య కార్యక్రమాలను నిర్వహించింది. మానవీయ విలువలు,మహిళాసాధికారత ,మతంతో పనిలేని జీవితం, పర్యావరణ పరిరక్షణ , మొదలైన అంశాలపై ప్రజలను జాగృత పరిచే కార్యక్రమాలను చేపట్టింది.రాజ్యాంగం పౌరలకిచ్చిన ప్రాథమిక హక్కైన భావప్రకటనా స్వేచ్ఛ అవశ్యకతను చాటుతూ, దానికోసం ప్రాణాలర్పించిన హేతువా దుల త్యాగాన్ని ప్రజలకు తెలియజేసింది. విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం,తార్కిక ఆలోచన పెంపు వంటి విషయా ల్లో ప్రతిభా పరీక్షలను నిర్వహించి, బాలల మేధోసంపదనుసమాజానికి చాటి, సత్కరించింది.

తెలంగాణలో మూఢ నమ్మకాలు,దురాచారాలు ఇప్పటికీ ఎక్కువగానే వున్నాయి. వాటికి వ్యతిరేకంగా ఈ సంస్థ అనేక కార్యక్రమాలు నిర్వహించటం ప్రజలకు తెలుసు.2017 సం.లో, ఇక్కడికి సమీపంలో వున్న కందుగుల గ్రామంలో మంత్రాల నెపంచూపి అందరూ తమను వెలివేస్తారన్న భయంతో, ఒక కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడినపుడు, మా.వి.వే. గట్టిగానే స్పందించింది. మంత్రాల భయాన్ని పోగొట్టటానికి ఆ కందుగుల గ్రామం నుండి, పెద్దపల్లి వరకూ ప్రజా చైతన్య యాత్రను నిర్వహించి గ్రామగ్రామాన మంత్రాల బూటకాన్ని వివరించింది. బాణామతి, గుప్త నిధులకోసం నరబలి, పూజలతో డబ్బును రెట్టింపు చేయటం,జాతకాల పేరుబలాలపై వున్న భ్రమలు, వాస్తు